శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## టీడీపీ నేతలపై కేసు నమోదు

**నెల్లూరు క్రైమ్, అక్టోబరు 5, ప్రభాతవార్త** చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ బుధవారం సాయంత్రం నెల్లూరు పోలీసులు అనుమతి లేకుండా శాంతియుత ర్యాలీ నిర్వహించి టీడీపీ నేతలపై నెల్లూరులోని చిన్న బజారు పోలీసులు కేసు నమోదు చేశారు. వారితో పాటు జనసేన, సీపీఐ నేతల పేర్లను కూడ ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. మొత్తం 16మందిపై 143, 341, 149 సెక్షన్ల కింద కేసు నమోదు చేస్తూ ఎఫ్ఐఆర్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం, ఈ కేసులో ఏ1 ముద్దాయిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కాగా, ఏ2గా వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఉన్నారు. ఏ3గా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఏ4గా గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, ఏ5గా వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఏ6గా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏ7గా ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, ఏ8గా సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, ఏ9గా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌రెడ్డి, ఏ10గా సీపీఐజిల్లా కార్యదర్శి దామా అంకయ్య, ఏ11గా తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మీ, ఏ12గా కావలి టీడీపీ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు, ఏ13గా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఏ14గా కోవూరు టీడీపీ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, ఏ15గా టీడీపీ నేత గుమ్మడి రాజా యాదవ్, ఏ16గా టీడీపీ నేత వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పేర్లను ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచారు.

## యాత్రికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి



**అనుమసముద్రంపేట, అక్టోబర్5, ప్రభాతవార్త:** ఏఎస్‌పేటలో గురువారం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11న జరిగే 250వ గంథమహోత్సవం సందర్భంగా దర్గాకు వచ్చే భక్తులు, యాత్రికులు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని శాఖల అధికారులతో నీరు, శానిటేషన్, పారిశుధ్యం, వైద్యం, పంచాయతీ వారు సమన్వయం చేసుకుంటూ ఉరుసును జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా ఇఒ మహ్మద్ హుసేన్, ఏఎస్‌పేట సర్పంచ్, వైసిపి మండల నాయకులు షేక్ జిలానీ బాషా , తహసిల్దార్ ఎ.వి.రమణరావ్, సంగం సిఐ రవినాయక్, ఆర్టీసి డిఎం, విద్యుత్, పోలీస్, 200మంది ఎన్‌సిసి , కార్యదర్శి యస్దానిబాషా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆల్‌దిబెస్ట్ టీం ఇండియా - ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు, అక్టోబర్5, ప్రభాతవార్త:** నెల్లూరులోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో మర్రిపాడు మండలం నందవరం గ్రామానికి చెందిన పలువురు క్రీడాకారులకు తన సొంత నిధులతో క్రికెట్ కిట్‌ను అందజేశారు. గడపగడపకు మన స్రపభుత్వం కార్యక్రమంలో భాగంగా యువత తమకు క్రికెట్‌కిట్ కావాలని కోరడంతో అందజేశారు.

గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జాతీయ స్థాయికి రాణించే విధంగా మన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 'ఆడుదాం ఆంధ్రా' అనే కార్యక్రమం ద్వారా యువతను క్రీడల పట్ల ప్రోత్సహిస్తున్నా మన్నారు. భవిష్యత్తులో మన రాష్ట్రం నుంచి ఎక్కువ మంది క్రీడాకారులు అనేక జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం నుంచి ప్రారంభం కానున్న వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్‌లో భారత జట్టు అత్యుత్తమంగా రాణించి 3వసారి కప్పు గెలవాలని ఆల్ దిబెస్ట్ తెలిపారు.

## 8న జిల్లా జూనియర్,సీనియర్ ఆర్చరీ జట్ల ఎంపికలు

**నెల్లూరు,అక్టోబర్5 ప్రభాతవార్త-విద్య** ఈనెల 20నుండి 24 వరకు కపడ జిల్లా పేంపల్లిలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర సాయి జూనియర్ బాలబాలికలు, సీనియర్ స్త్రీపురుషులు, ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపికలను ఈనెల 8న నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నామని జిలాల అచ్చరీ అసోసియేషన్ అద్యక్ష్య,కార్యదర్శులు పల్లంరెడ్డి శ్రీహర్ష, పావురాల వేణులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు వారి వారి ఆధార్‌కార్డు, జనన ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 9441955334 కు కాల్ చేయ్యాలని ఆయన కోరారు.

## రాజకీయాల్లో మార్పుకోసం యువత ఓటుహక్కును నమోదు చేసుకోవాలి



**నెల్లూరు,అక్టోబరు5 ప్రభాతవార్త-విద్య** రాజకీయాల్లో మారు ్పను తీసుకురావటం కోసం యువత వారి ఓటు హక్కును నమోదు చేసుకుని, తప్పక వినియోగించుకోవాలని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని స్దానిక చాకలివీధిలోని రావూస్ కళాశాలలో మై ఫస్ట్ఓట్ ఫర్ జనసేన కార్యక్రమంలో భాగంగా 18 సంవత ్సరాలు నిండిన విద్యార్థులతో ఓటరు నమోదు కార్య క్ర ˘మాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడపాలన్నా, విద్య, ఉపాది అవకాశాలుపెరగాలన్నా యువత తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను రానున్న ఎన్నికల్లో గెలిపిం చాలన్నారు. రాష్ట్ర భవిష్యత్, ప్రజా శ్రేయస్సు కోసం పవన్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు స్వాగతించటం జరిగిందన్నారు.

రేపటి తరం యెవత కూడా తమ అధినేతను ఆశీర్వదించేందుకు ముందుకు రావటం సంతోషంగా ఉందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక ్కరు ఓటరుగా నమోదు కావాల్సిన అవసరం ఉందన్నారు. వైకాపా ప్రభుత్వంలో ప్రజలు, విద్యార్దులు, కూలీలు, కార్మికులు, నానా ఇబ్బందులు పడుతు న్నారన్నారని, సంక్షేమం పేరుతో పేద ప్రజల జీవితాలను అప్పుల పాలు చేశారని, ఆరోపించారు. రాష్ట్ర ఖజానా కాళీ చేసి, అలోటును పూడ్చేందుకు అధిక పన్నులను విధిస్తూ నియంతలా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని దీనిని ఎదిరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

వైకాపాకు రానున్న ఎన్నికల్లో ప్రజలు వారి ఓటు హకు ్కతో బుద్ధిచెప్పేందుకు సిద్దంగా ఉన్నారని, యువత కూడా ఇందులో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం మై ఫస్ట్ఓట్ ఫర్ జనసేన ప్లకార్డులు ప్రదర్శించి ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా వీర మహిళా కన్వీనర్ కోలా విజయలక్ష్మీ, రేణుక, బన్నీ, వర, తరుణ్, ప్రశాంత్‌గౌడ్,హేమచంద్ర యాదవ్, కార్ి్తక్, శ్రీను, కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌ని ఢీకొట్టి ఆటో బోల్తా...బాలుడు మృతి

**కావలి రూరల్, అక్టోబరు 5 ప్రభాతవార్త** ట్రాక్టర్‌ని ఢీకొని ఆటో బోల్తా పడి బాలుడు మృతి చెందిన సంఘటన గౌరవరం సర్వీస్ రోడ్డులో గురువారం జరిగింది. కావలి రూరల్ పోలీసుల కథనం మేరకు.. ఒంగోలు నుండి కడనూతల గ్రామంలో వున్న తన తండ్రిని చూసేందుకు శ్రావణి, తన కుమారుడు మోహన్ విశ్వక్సేన్, నాలుగు సంవత్సరాల పాప సహర్షతో ఆటోలో బయలుదేరి కావలిలో దిగారు. కావలి నుండి మరో ఆటోలో బయలుదేరగా మార్గమధ్యంలోని కావలి రూరల్ మండలం గౌరవరం సర్వీస్ రోడ్డులో ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను ఆటో డ్రైవర్ అతి వేగంగా ఢీకొట్టాడు. దీంతో ఆటో తిరగబడి అందులో వున్న మోహన్ విశ్వక్సేన్ అనే బాలుడికి బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రావణికి, ఆమె కుమార్తెకు, గౌరవరం గ్రామానికి చెందిన పూసిపాటి చిన్నమ్మలకు గాయాలైనట్లు పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ భూముల్లో యధేచ్ఛగా తెల్లరాయి తవ్వకాలు





**సైదాపురం, అక్టోబరు5, ప్రభాతవార్త** ప్రశాంతతకు మారుపేరుగా ఉండే సైదాపురం మండలంలో ఉన్న పల్లెలు నేడు అక్రమ మైనింగ్‌కు వెలవెలలాడుతున్నాయి. మండలంలో ఉన్న ప్రభుత్వ ఫారెస్టు భూముల్లో యధేచ్ఛగా గత నాలుగు నెలలుగా కొంత మంది అక్రమదారులు యంత్రాల సహాయంతో తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తూ ప్రభుత్వానికి రూపాయి కూడా రాయితీ చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. అయితే ప్రభుత్వ ఖజానాన్ని కాపాడాల్సిన రెవెన్యూ, మైనింగ్‌కు సంబంధించి కొంత మంది అధికారులు కొంత మంది అక్రమదారులతో చేతులు కలిపి నెలనెల లక్షల్లో మామూళ్లు తీసుకోవడంతో ప్రశాంతంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో పగలు రాత్రి తేడా లేకుండా అడ్డు వచ్చిన వారిపై రెచ్చిపోతూ భారీ యంత్రాల సహాయంతో అక్రమదారులు తెల్లరాయిని దోచేస్తున్నారంటూ ప్రజల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండల పరిధిలోని పెరుమాళ్లపాడు గ్రామ సమీపంలో ఉన్న భూముల్లో అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నాయంటూ జిల్లా అటవీ శాఖ అధికారి ఆవుల చంద్రశేఖర్‌కు స్థానికులు సమాచారం అందించడంతో జిల్లా ఫారెస్టు రేంజర్ ఎస్.మాల్యాద్రి, తన సిబ్బందితో కలిసి గురువారం తెల్లవారుజామున దాడులు నిర్వహించారు. దాడులు చేసే సమయంలో యంత్రాలు ఉండటంతో ఆ ప్రాంతం రెవెన్యూ పరిధిలోకి రావడంతో వెంటనే రెవెన్యూ అధికారులకు సమాచారం అందించడం జరిగిందని మాల్యాద్రి తెలిపారు. దీంతో రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని నాలుగు యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నారాయణ మాట్లాడుతూ పెరుమాళ్లపాడు గ్రామంలో ఉన్న సర్వే నెంబరు 677 ప్రభుత్వ భూముల్లో యంత్రాల సహాయంతో ఖనిజ సంపద కొల్లగొడుతున్నారని ఉన్నతాధికారులు సమాచారం ఇవ్వడంతో వారి ఆదేశాల మేరకు రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖ బృందంతో దాడులు చేసి ఒక ఇటాచి మిషన్, ఎల్అండ్‌టీ కోమటోస్ మిషన్, జేసీబీ 205 ఎల్‌సీ, జేసీబీ 215 ఎల్‌సీ మిషన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో మైనింగ్ విజిలెన్స్ ఆర్ఐ వెంకటకృష్ణ ప్రసాద్. మైనింగ్ ఆర్ఐ దేవిసింగ్, ఫారెస్టు అధికారులు విజయ్‌కుమార్, రవిశేఖర్, వీఆర్వోలు సుబ్బయ్య, రఘు, హెడ్‌కానిస్టేబుల్ నారయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో అరికట్టాలి



**నెల్లూరు అర్బన్, అక్టోబరు 5, ప్రభాతవార్త** జిల్లాలో బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు కార్యచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ హరినారాయణన్, రెవెన్యూ, విద్య, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై జిల్లాలో గ్రామ స్థాయి నుండి, జిల్లా స్థాయి బాల్య వివాహాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ, పోలీసు, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంగా పనిచేస్తూ కౌమార దశలో ఉన్న బాలికల సాధికారిత, బాల్య వివాహాల నిరోధానికి చేపట్టాల్సిన చర్యలపై కార్యచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా రెవెన్యూ అదికారిణి ఆదేశించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పాఠశాలల్లో పెద్ద ఎత్తున ప్రచార, అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా కార్యక్రమాలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలతో పాటు ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో ఉన్న 12 నుండి 18 ఏళ్ల బాలికల వివరాలను సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయమ్మ, జిల్లా విద్యాశాఖాధికారి గంగా భవాని, ఐసీడీఎస్ పీడీ హేన సుజన తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది శ్రేయస్సే ముఖ్యం




**నెల్లూరు క్రైమ్, అక్టోబరు 5, ప్రభాతవార్త** నగరంలోని స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో ఉన్నటువంటి ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు విజయవాడ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ కేవీ ప్రేమ్‌జిత్ ఆధ్వర్యంలో జిల్లాలోని హోంగార్డ్స్‌కు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న మీ దాతృత్వ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పోలీసులతో సమానంగా హోంగార్డులకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఎటువంటి సమస్యనైనా మా దృష్టికి తీసుకురండి.. మీకు తోడుగా ఉంటామని భరోసా కల్పించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండి శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అంనతరం హోంగార్డుల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తానని, ఇతర శాఖలతో ముడిపడిన డీజీపీ, సంబందిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా ప్రతి శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే పోలీసు గ్రీవెన్స్‌ను వినియోగించుకోవాలని, వ్యక్తిగతంగా వారికి ఉన్న సమస్యలను తెలిపి, పరిష్కారం పొందవచ్చని తెలియజేశారు. అనంతరం ట్రాఫిక్ నందు విధులు నిర్వహిస్తూ అకాల మరనం పొందిన హెచ్‌జీ-98 వి.అరుణకుమారి కుమారుడు యస్వంత్‌కు ఒక్క రోజు గౌరవ వేతనం రూ.3,86,240ల చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి. విజయవాడ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ కేవీ ప్రేమ్‌జిత్, హెచ్‌జీ డీఎస్పీ చంద్రమోహన్, హెచ్‌జీ ఆర్ఐ రమణారెడ్డి, ఎస్‌బీ సీఐ 1,2, పీఆర్వో, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 16నుంచి ఈవీఎం ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీలు



**నెల్లూరు అర్బన్, అక్టోబరు 5, ప్రభాతవార్త** జిల్లాలో ఈనెల 16వ తేదీ నుంచి ఈవీఎం ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీలు చేపడతామని జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఓటరు జాబితా పునశ్చరణ, ఇతర ఎన్నికల సంబంధిత అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిధ ప్యాట్లు మొదటి దశ తనిఖీలను ఈనెల 16వ తేదీ నుంచి చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమయానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు రావాలని సూచించారు. ఈనెల 27న సమీకృత ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ జరుగుతుందన్నారు.

అక్టోబరు 27నుంచి డిసెంబరు 9వరకు స్వీకరించిన అభ్యంతరాలను డిసెంబరు 26వ తేదీ కల్లా పరిష్కరిస్తామన్నారు. ఓటర్ల జాబితాలో నూరుశాతం అర్హులైన ఓటర్లు నమోదైఉండాలనే లక్ష్యంతో భారత ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు వారం వారం వివిధ రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా డీఆర్వో తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ ప్రతినిధులు చేజర్ల భువనేశ్వర ప్రసాద్, బీజేపీ ప్రతినిధులు శ్రీనివాస్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు ధరణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ మనుగడ కోసం అందరూ కష్టపడి పనిచేయాలి



**నెల్లూరు,అక్టోబరు5 ప్రభాతవార్త-విద్య** ఆర్టీసీ సంస్థ మనుగడ కోసం అధికారులు,ఉద్యోగులు,కార్మికులు అందరూ కష్టపడి పనిచేయ్యాలని ఏపిఎస్ఆర్టీసీ డైరెక్టర్ ఏ.రాజారెడ్డి పేర్కొన్నారు. గురువారం నెల్లూరు నగరానికి విచ్చేసిన ఆయన ఆర్టీసీ ప్రదాన బస్టాండులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏన్నో ప్రభుత్వాలు వచ్చినా ఆర్టీసీని, కార్మికులను పట్టించుకున్న ధాఖలాలు లేవన్నారు. 2020లో వైకాపా ప్రభుత్వం అదికారంలోకి రాగానే ఇచ్చిన మాటను నెరవేరు ్చతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం జరిగిందని, 51488మంది సంస్థ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

కరోనా సమయంలో కూడా అందరికి జీతాలు ప్రభుత ్వమే ఇచ్చిందని గుర్తుచేశారు. సంస్థ మనుగడ కోసం లాబాలను పెంచే విధంగా కష్టపడాలని సూచించారు. ఆర్టీసీలో ప్రవేశపెట్టిన కార్గో సేవలు ఆదాయబాటలో నడుస్తున్నాయని, ప్రస్తుతం ఏటా 220కోట ్ల మేర ఆదాయం వస్తుందన్నారు. రానున్న నాలుగు నెలల్లో ఈ ఆదాయాన్ని రూ.1000 కోట్లు పెంచటమే లక్ష్యంగా చర్యలు తీసుకోనున్నామన్నారు. ఇందుకోసం అన్నీ జిల్లాల్లో పర్యటించి స్థానికంగా ఉండే పారిశ్రామికవేత్తలు,వ్యాపారులు, ప్రజలతో సమావేశాలు నిర్వహిస్తున్నామని, వారినుండి విలువలైన సూచలను, సలహాలు తీసుకోవటం జరుగుతుందన్నారు. వాటిని ఎప్పటికప్పుడు అమలు చేస్తూ ఆదాయం పెంచే విధంగా ప్రణాళికలను తీసుకుటుంటున్నామన్నారు. జిల్లాలోకార్గో సేవలు సంస్కృత్తి కరంగా ఉన్నాయని, గత ఏడాదితో పోల్చితే ప్రస్తుతం 20శాతం ఆదాయం పెరగటం సంతోషదాయకమన్నారు. అన్నీ జిల్లాలు ఇదే స్పూర్తితో పనిచేయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది కేవీ రమణ, ఐ.సురేష్‌బాబు, రాజశేఖర్, నెల్లూరు కార్గో మేనేజర్ దివ్యకామాక్షి, 1డిపో సిఐ శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

## కలువాయిలో భవానీ దీక్షలు ప్రారంభం

**కలువాయి అక్టోబర్ 5 ప్రభాతవార్త** శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని కలువాయి మండలంలో బుధవారం నుండి భవానీ దీక్షలు ప్రారంభం అయ్యాయి.కలువాయి గ్రామ దేవత శ్రీకలువాయమ్మ అమ్మవారి దేవస్దానం నందు భక్తులు 41 రోజులు పాటు దీక్షలు బోని దేవి శరత్నవరాత్రి మహోత్సవాలలో అమ్మవారికి జరిగే విశేష కార్యక్రమాలలో భక్తులతోపాటు భవానీ స్వాములు అమ్మవారి సేవలో తరంచి అనంతరం విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధికి చేరి ఇరుముడులు సమర్పించడం ఆనవాయితీ అదే విధంగా ఈనెల 15 నుండిప్రారంభం అయ్యే దశరా ఉత్సవాలలో యువకులు పెద్దఎత్తున దీక్షలు పూనడం ఆనవాయితీ.

## జగనన్న ఆరోగ్య సురక్ష ను సద్వినియోగం చేసుకోండి



**అనుమన ముద్రంపేట, అక్టోబర్ 5,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టు కొని ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నా రని ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్‌పేట మండల జెసిఎస్ కన్వీనర్ పులిమి వెంక టరమేష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని అనుమసముద్రం గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కె.హజరత్తమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. మరో అడుగు ముందుకు వేసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సుమారు 3 వేలకు పైగా వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చి మరింత ఆరోగ్యంపై భద్రత కల్పించిన ఘనత జగన్మోహన్‌రెడ్డి దేనన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి పేదవాడికి మెరుగైన ఆరోగ్యం అందిస్తుందన్నారు. ఈ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా మెడికల్ క్యాంప్ ఆవరణలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్ మందుల పంపిణీ కౌంటర్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషక విలువ లున్న ఆహార కౌంటర్‌ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ఎం.భా స్కర్, తహసిల్దార్ ఎ.వి.రమణ రావ్, చిరమన , ఏఎస్‌పేట వైద్యాధికారులు డాక్టర్ రహమతున్నీసాబేగం, డాక్టర్ భవ్యశ్రీ , చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ చిరంజీవి, , జనరల్ మెడిసిన్ వైద్యాధికారి డాక్టర్ పురుషోత్తం, ఇఒపిఆర్‌డి శంకర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కస్తూరి, కార్యదర్శి భరత్, ఆరోగ్య సిబ్బంది , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆరోగ్య రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దడమే జగన్ లక్ష్యం



**సీతారామపురం అక్టోబర్ 5ప్రభాతవార్త** సీతారామపురం సంపూర్ణ ఆరోగ్య రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని ఉంచడానికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకొని అడుగులు వేస్తు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వైసిపి ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కున్నారు.గురువారం మండలంలోని మారంరెడ్డిపల్లి సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.రోగులకు చేస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు.పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందాన్ని అందించాలని గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఆరోగ్యశ్రీలో సుమారు 3 వేలకు పైగా వ్యాధులను చేర్చి పేదవారికి మరింత ఆరోగ్య భద్రత కల్పిస్తున్న ఘనత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు.ఆరోగ్య సురక్షలో భాగంగా ప్రతి ఇంట్లోని కుటుంబసభ్యులకు అవసరమైన ఏడు రకాల పరిక్షలు చేసి వారి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి ఒక్క రూపాయి ఖర్చులేకుండా వైద్యసేవలు అందిస్తున్నారని వివరించారు.దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు ఏమి అవసరమే ఆలోచన చేస్తు సంక్షేమ కార్యాక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు.ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి, ప్రధానమంత్రి 15 సూత్రాల కమీటి మెంబర్ డాక్టర్ కలివెల ఎలిష్‌కుమార్, తహసిల్దారు ఎంవికె సుధాకర్‌రావు, ఎంపిడిఓ రంగసుబ్బరాయుడు, వైస్ ఎంపిపి బసిరెడ్డి కృష్ణారెడ్డి,సర్పంచ్ గాజులపల్లి భారతి,చంద్రారెడ్డి,వైద్యాధికారిణి ఎ స్వప్న, గొల్లపల్లి తిరిపాల్,బాలినేని మాబయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షద్వారా ప్రజలకు వైద్యసేవలు



**సంగం అక్టోబర్ 5 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమం గ్రామ సర్పంచ్ కరకంబాకం పద్మమ్మ అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమానికి తహసిల్దారు నాగరాజు,ఎంపిడిఓ గోపి,విజిపిఆర్‌డి రమేష్‌బాబు ,డాక్టర్ ప్రతీమ, డాక్టర్ శ్రీనివాసులురెడ్డి హాజరు అయ్యారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతు ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని అన్నారు.వాలింటర్లు సర్వే చేసి గ్రామంలో ఎంతమంది అనారోగ్యవంతులు ఉన్నారు.ఎంతమంది దీర్ఘకాలిక వ్యాధులతో బాదపడుతున్నారు గుర్తించి అవసరమైన వారిని ఆరోగ్యశ్రీ ద్వారా కార్పోరేట్ హాస్పటల్‌కి తరలించి,మిగిలిన వారికి స్పెషలిస్టులు వైద్యపరీక్షలు నిర్వహించారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం మందులు పంపిణీ చేశారు. అలాగే ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన పౌష్టిహాకార స్టాల్స్ ను సందర్శించారు.ఈకార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కరకంబాకం శంకరయ్య, మండల కోఆప్షన్ మెంబర్ మన్సూర్, ఎంపిటిసి సభ్యులు పి.సుబ్బారెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం నరేష్, సెక్రటరీ నాయబ్,ప్రవీణ,అరుణ,హౌసింగ్ ఏఇ ఖరిముల్లా,ఎన్ఆర్‌జిఎస్ సురేష్,పలువురు వైసిపినాయకులు,సచివాలయం సిబ్బంది,వాలింటరీలు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష అద్భుతమైన పథకం



**ఉదయగిరి అక్టోబర్ 5 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని కృష్ణపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ అక్కి ప్రమీలా అధ్యక్షతన నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వలన బడుగు బలహీన వర్గాలు అయిన చాలా మందికి ఒంటిరిగా ఉంటున్న మహిళలకు ఆరోగ్యాన్ని కాపాడుకునే గొప్ప అవకాశమని తెలిపారు. ముందుగా వైద్యసిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్య సమాచారాన్ని సేకరించి అనారోగ్య కారణాలతో బాదపడుతున్నవారికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో స్పెష్టలిస్టులు అయిన వైద్యుల చేత నాణ్యమైన వైద్యాన్ని అందించడమే కాకుండా వారికి పూర్తిగా ఉచితంగా మందులు పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి బారీగా ప్రజలు తరలివచ్చారు.ఈకార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించిన రాజగోపాల్‌రెడ్డి వాటిని రుచిచూసి బలవర్ధకమైన పౌష్టికాహారం అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా ప్రజలకు అందిస్తున్నారని వారిని అభినందించారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ఈశ్వరమ్మ,తహసిల్దారు సానా శ్రీనివాసులురెడ్డి, వైదా ్యధికారి డాక్టర్ ఠాగూరు,గాజుల తాజుద్దీన్,అక్కిబాస్కర్‌రెడ్డి,సిఎం ఓబుల్‌రెడ్డి,గ్రామ సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో జగనన్న ఆరోగ్య సురక్ష



**చేజర్ల, అక్టోబర్5, ప్రభాతవార్త:** మండలంలోని పాడేరు గ్రా మ సచివాలయంలో గురు వా రం జగనన్న ఆరోగ్య సు రక్ష కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు మెహతాబ్, నవీన్, రాకేష్, దీప్తి పాల్గొ న్నారు. జగనన్న ఆరోగ్య సు రక్ష పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దీర్ఘకాలాఇక వ్యాధులకు ప్రభుత్వం ఊరట కలిగిస్తూ ఇంటివద్దకే వైద్య సేవలందిస్తున్నారని వైద్యులు పేర్కొన్నారు. రోగులకు బిపి, షుగర్, రక్తపరిక్షలు నిర్వ హించారు. గర్భవతులు, బాలింతలకు దీర్ఘకాలిక వ్యాదులు లేకుండా , వయసుకు తగిన బరువు లేని పిల్లలకు , కుష్టు, క్షయవ్యాధులు కలిగిన వారికి ప్రత్యేక పరిక్షలు నిర్వహించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ పూనూరు బాలగంగాధర్‌రెడ్డి, ఎంపిడిఓ షేక్ కరిముల్లా, ఎంపిటిసి సభ్యులు జి.ప్రభావతి సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## జ్యోతిష్య వైదిక సమ్మేళనంను జయప్రదం చేయాలి



**కావలి రూరల్, అక్టోబరు 5 ప్రభాతవార్త** విశ్వకర్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వాస్తు, జ్యోతిష్య వైదిక సమ్మేళనం ఈ నెల 15వ తేది గుంటూరు అరండల్‌పేట నాల్గవ లైన్‌లోని విశ్వబ్రాహ్మణ కళ్యాణమండపంలో జరుగుతుందని విశ్వకర్మ సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బాలబ్రహ్మాచారి, కో చైర్మన్ డాక్టర్ మాచవరం గౌరీశంకర్‌లు తెలిపారు. ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిధిగా పంచాంగకర్త, సిద్దాంతి, భక్తి టివి ప్రవచన కర్త నయకంటి మల్లికార్జునశర్మ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. డాక్టర్ రధం మదనచార్య సిద్ధాంతి జ్యోతిష్యంలో గ్రహాల గురించి చెబుతారని, డాక్టర్ చిత్రలగు రు మూర్తి సిద్దాంతి వాస్తు శాస్త్రంలో గణితం చేయడం, వాస్తు టిప్స్, డాక్టర్ సందూరి బ్రహ్మయ్యచార్యులు వాస్తు శాస్త్రంలో మెళుకువులు వివరిస్తారని తెలిపారు. ఈ సమ్మేళనంలో పాల్గొనే వారికి జాతీయ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమ్మేళనంలో పాల్గొనదలిచిన వారు 9985275385, 7382592852 సెల్ నెంబర్లకు ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.

## ఇద్దరు ఉపాధ్యాయుల్ని సత్కరించిన జెవివి



**కావలి, అక్టోబరు 5 ప్రభాతవార్త** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో గురువారం ఇద్దరు ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించారు. విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్‌గా పనిచేస్తున్న జి.కళ్యాణి, బోగోలు మండలం పాతబిట్రగుంట పాఠశాలలో ఉపాధ్యాయరాలుగా పనిచేస్తున్న వేమూరు కళ్యాణ్‌లను శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జెవివి గౌరవాధ్యక్షులు బెజవాడ రవికుమార్, విశ్రాంత ఎంఇవో కల్లయ్య, జెవివి కోశాధికారి టి.సుబ్బరామశర్మ, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, జిల్లా ఉపాధ్యక్షులు పి.జానకిరామ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయరాలు చాకలకొండ శారద, జెవివి బాధ్యులు స్వర్ణలత, కె.జాన్, మురళీకృష్ణ, హరిశ్చంద్రారెడ్డి, యం.మాలకొండారెడ్డి, జెవివి సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

**వరికుంటపాడు, అక్టోబర్ 5,ప్రభాతవార్త :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము పేదలకు ఓ వరం అనీ జెడ్పిటీసీ సభ్యుడు రావెళ్ళ నాగేంద్ర,సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు అన్నారు.మండలంలోని రామాపురం సచివాలయ పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక క్యాంపును నిర్వహించారు.ఈ కార్యక్రమములో పాల్గొన్న జెడ్పిటీసీ సభ్యుడు రావెళ్ళ నాగేంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య వైద్యరంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేద వర్గాలకు ఎంతో భరోసా లభిస్తుందన్నారు.పైసా ఖర్చు లేకుండా అన్ని రకాల వైద్య సేవలను ఉచితంగా అందించిన ఘనత వైకాపా ప్రభుత్వం కే దక్కుతుందన్నారు.

**ఆకట్టుకున్న ఐసిడిఎస్ వంటకాలు :** జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తేజశ్విని ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు స్థానికంగా దొరికే పదార్థాలతో తయారు చేసిన పోషక విలువలు కలిగిన వంటకాలు క్యాంపు కే ఆకర్షిణీయంగా నిలిచాయి.క్యాంపు కు వచ్చిన ప్రజాప్రతినిధులు,అధికారులు ఆ వంటకాలను రుచి చూడక తప్పలేదు.ఈ కార్యక్రమములో వైకాపా మండల కన్వీనర్ అంద్రా బాల గురవారెడ్డి,వైఎస్ ఎంపీపీ దేవనబోయిన మధు,ఎంపిడిఓ శ్రీదేవి,ఎంఈఓ రమణయ్య,పంచాయతీ కార్యదర్శి ప్రభుదాస్,సచివాలయ కన్వీనర్ దారపనేని చెన్నారాయుడు,వైకాపా నేతలు మేడసాని చెన్నకేశవులు,రాయిళ్ళ మధు,తోడెందుల నరసింహారావు,మల్లి ,వైద్యాధికారులు కరిష్మా,ఆయోషా,వివిధ శాఖల అధికారులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రెవిన్యూ గ్రామ సభలు



**వరికుంటపాడు, అక్టోబర్ 5,ప్రభాతవార్త :** మండలంలో గత మూడు రోజులుగా జరిగిన రెవిన్యూ గ్రామ సభలు గురువారం ముగిసాయి.మండలంలోని తూర్పు బోయమడుగుల గ్రామంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సాయి కిరణ్,విఆర్ఓ కేశవమూర్తి లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమము లో సర్పంచ్ చల్లకొలుసు నాగరాజు,వైకాపా నేత మాగంటి శ్రీనివాసులు పాల్గొన్నారు.అలాగే గొల్లపల్లి గ్రామంలో తహశీల్ధార్ కార్యాలయ జూనియర్ సహాయకులు సుభాని,విఆర్ఓ శేషారెడ్డి ,సర్వేయర్ రేణుక లు అర్జీలు స్వీకరించారు.స్థానిక వైకాపా నేతలు గంగవరపు పుల్లయ్య నాయుడు,ప్రసాద్ ,నరసింహ లు తదితరులు పాల్గొన్నారు.ఇస్కపల్లి లో విఆర్ఓ ఆంతోనిబాబు,సర్వేయర్ రేణుక లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

## కలువాయిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం



**కలువాయి అక్టోబర్ 5 ప్రభాతవార్త** మండలకేంద్రమైన కలువాయిలో బివిఎస్ఆర్ జడ్‌పిహైస్కూల్ నందు సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న 290 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి అందుకు సంబందించిన మందులు అందజేశారు. అదే విధంగా 66 మందికి కంటి వైద్యపరీక్షలను నిర్వహించినట్లు కుల్లూరు పిహెచ్‌సి వైద్యులు పి ప్రియాంక తెలిపారు.ఉచితంగా వైద్యపరీక్షలు ప్రత్యేక వైద్యసేవలు ఉచితంగా మందులు అదే విధంగా కంటి పరీక్షలు కళ్ళద్దాలతోపాటు మెరుగైన వైద్యసేలను జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందరికి అందించడం జరుగుతుందని కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సురక్ష కార్యక్రమంలో జరుగుతున్న పరీక్షలను జడ్‌పిటిసి పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి, తహసిల్దారు జి స్వర్ణ, ఎంపిడిఓ గోవర్ధన్, ఇఒపిఆర్‌డి నారాయణ,పంచాయితీ సెక్రటరీ సుధాకర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సచివాలయ సిబ్బంది.వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



**సైదాపురం, అక్టోబరు 5, ప్రభాతవార్త** మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ నందు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల అడ్మిన్ అధికారి పురుషోత్తం శివకుమార్ ప్రధానోపా ధ్యాయురాలు అయిన పీఏస్ శర్మను ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి-2 సుప్రజ, పాఠశాల ఉపాధ్యాయులు అశ్విన్‌కుమార్, వెంకరెడ్డి, పుల్లయ్య, కిషోర్‌కుమార్‌రెడ్డి, సులోచన, శశికళ, రాజేశ్వరి, పీడీ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించండి

**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 5, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలో జర్నలిస్టు భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్(ఏపీఎంఎఫ్) జిల్లా కన్వీనర్ ఐ.మల్లికార్జున నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్‌ను కోరారు. ఏపీ ఎంఎస్ జిల్లా అడహాక్ కమిటీ సభ్యులు గురువారం నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టు నిర్మాణానికి స్థలం కేటాయింపు కోసం డిమాండ్ చేస్తూనే ఉన్నామన్నారు. జిల్లాలో జర్నలిస్టులు వివిధ పనుల నిమిత్తం నెల్లూరు నగరానికి వస్తే ఇక్కడ కనీసం విశ్రాంతి తీసుకునేందుకు అవకాశం లేదన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టు భవన్ నిర్మాణం అవసరమన్నారు. కమీషనర్ వికాస్ మర్మత్ సానుకూలంగా స్పందిస్తూ భూ కేటాయింపు విషయం కౌన్సిల్లో తీర్మాణానికి ప్రవేశపెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎఫ్ అడహక్ కమిటీ కో కన్వీనర్లు ఎం.శ్రీహరి, మహమ్మద్ రఫీ, సీనియర్ జర్నలిస్టులు వెంటేశ్వర్లు, గౌతమ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆశీర్వాదాలే జగనన్నకు శ్రీరామరక్ష



**వింజమూరు, అక్టోబర్5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళల ఆశీర్వాదాలే జగనన్నకు శ్రీరామక్ష అని ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని సచివాలయం -2 పరిధిలోని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. స్థానిక నేతలతో కలసి రాజగోపాల్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతూ జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రభుత్వ పథకాల అమ లుగురించి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని జగనన్న నెరవేరుస్తూ రానున్న ఎన్నికల్లో ప్రజా మద్ధతును కూడగట్టేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఎక్కడా అవినీతి లేకుండా సుపరిపాలన అందిస్తూ సచివా లయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన, సత్వరమే లబ్ధి పొందేలా కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ఎల్లోమీడియాలో ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి విజయఢంకా మ్రోగిస్తుందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్ళీ జగనన్నే సిఎం కావాలన్నారు. ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలందరికీ వాస్తవాలు తెలు సన్నారు. టిడిపికి రాష్ట్రంలో భవిష్యత్తే లేదన్నారు . ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృ ష్ణారెడ్డి, మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి, ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, వైఎస్ఆర్ యువజన నాయకులు గణపం రమేష్‌రెడ్డి, మాజీ కన్వీనర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఆనంగి రాజేష్, సూరం వినోద్‌రెడ్డి, నీలం సంజీవరెడ్డి, కొంకల వెంకటేశ్వర్లురెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు కాలేషా,మద్దూరు బాలకృష్ణారెడ్డి, గురవారెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, పల్లా అంకయ్య, లక్ష్మీనారాయణ, జెసిఎస్ కన్వీ నర్ పల్లాల ప్రసాద్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ కార్యదర్శి నాగిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికి ఆరోగ్యం



**వింజమూరు, అక్టోబర్5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లక్ష్యం ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించడమేనని జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని శంఖవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలకు శిబిరంలో అందిస్తున్న సేవలను జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డిలు తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబులు పరిశీలించారు. అందరికీ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఈ శిబిరంలో స్పెషలిస్ట్ వైద్యులు వైద్యపరిక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. హైపర్‌టెన్షన్, డయాబెటిక్, హైపో థైయిరాయిడ్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు , పోషకాహారలోపం ఉన్న గర్భిణీలకు, బాలింతలకు , మహిళలకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అవసరమైన వారికి ప్రభుత్వమే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యసేవలంది స్తారన్నారు. నిరుపేదలు కార్పోరేట్ వైద్యాన్ని పొందవచ్చన్నారు. దాంతో ప్రతి కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంతో వారి కుటుంబంలో వెలుగులు నింపాలన్నదే జగనన్న ఉద్దేశమన్నారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషకాహార కౌంటర్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు భోగిరెడ్డి ఓబులురెడ్డి, వైద్యులు డాక్టర్ అన్వేష్, డాక్టర్ సృజన, డాక్టర్ సాయితేజస్విని, డాక్టర్ ఉమామహేష్, డాక్టర్ పవన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షకీలా, ఆర్ఐ శిరాజ్, వైద్య, ఆరోగ్య సిబ్బంది, సిహెచ్ఓ గిరికుమారి, ఎఎన్ఎంలు, ఆశావాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, లెక్కల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను వీడదాం - పర్యావరణాన్ని కాపాడుదాం




**వింజమూరు, అక్టోబర్5, ప్రభాతవార్త:** ప్రజలందరూ ప్లాస్టిక్‌ను వీడి పర్యావరణాన్ని కాపాడాలని తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు పేర్కొన్నారు. గురువారం శంఖవరంలో ఆయిల్ నాచ్యురల్ గ్యాస్ కార్పోరేషన్ అందించిన జూట్‌బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వింజమూరువాసి కేంద్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ యల్లాల వెంకటరామిరెడ్డి ఏర్పాటు చేసిన జూట్‌బ్యాగ్‌లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్లాస్టిక్ వాడకానికి దూరంగా ఉండాలనా న్నరు. జడ్పీటిసి సభ్యులు గణపంబాలకృష్ణారెడ్డి, భోగిరెడ్డి ఓబులురెడ్డి, యల్లాల రఘురామిరెడ్డి, వనిపెంట వెంకటసుబ్బారెడ్డిలు జూట్‌బ్యాగ్‌లను పంపిణీ చేశారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌వాడకాన్ని నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రపంచం ఎదుర్కోబోతున్న అతిపెద్ద ముప్పు ప్లాస్టిక్ బ్యాగుల వినియోగమన్నారు. నేడు ప్లాస్టిక్ వినియోగ వస్తువులను వాడకుండా ఉండేవారే లేరన్నారు. వాటివలన వచ్చే అనర్ధాలను వారు వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రాజేష్‌బాబు, నాయకులు శివారెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండు మోటార్‌బైకులు ఢీ ఒకరికి గాయాలు

**ఉదయగిరి అక్టోబర్ 5 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం సర్వరాబాద్ గ్రామానికి సమీపంలో రెండు మోటార్‌బైకులు ఎదురెదురుగా ఢీకున్న ఘటనలో ఒక వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి.స్థానికులు 108కి సమాచారాం ఇవ్వగా చికిత్స కోసం వారిని ఉదయగిరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించడం జరిగింది.ప్రమాదం జరిగిన వెంటనే యాక్సిడెంట్ చేసిన వాహనదారులు వాహనాన్ని అక్కడే వదలివేసి పరారైయ్యారని పోలీసులకు సమాచారం ఇచ్చారు.గాయపడిన వ్యక్తి దుత్తలూరు మండలం వెంకటం పేట గ్రామానికి చెందిన వ్యక్తిగా సమాచారం అందినట్లు పోలీసులు తెలిపారు.

## బ్రాందిషాపును తొలగించండి

**మనుబోలు, అక్టోబర్5, ప్రభాతవార్త:** మండలంలోని బద్దివోలు గ్రామంలో బ్రాందిషాపుముందు గురువారం ఉదయం మహిళలు బ్రాందిషాపు తొలగించాలంటు నిరసన ఆందోళన చేశారు.ఈబ్రాందిషాపువల్ల తాగుబోతుల ఆగడాలు మహిళలకు వేదింపులు ఎక్కువయ్యాయని తెలిపారు.బద్దివోలు,పల్లిపాళెం మద్యలో షాపువున్న సంగతి తెలిసిందే సాయంత్రంపూట హైస్కూలునుంచి పల్లిపాళెంవెళుతున్న విద్యార్దినులకు మహిళలపట్ల ఇటీవల త్రాగుబోతులు ఆగడాలకు పాల్పడుతున్నారని బ్రాందిషాపు ప్రక్కన మందుబాబులతో ప్రమాదం పొంచివుందని తెలిపారు.చాలారోజులుగ మహిళలు బ్రాందిషాపువద్ద భయపడుతు రాకపోకలు సాగిస్తున్నారని దీనిని వెంటనే తొలగించాలంటు పల్లిపాడు గ్రామానికి చెందిన మహిళలు నిరసన చేపట్టారు.

## లస్సీ సెంటర్ ప్రారంభం

**ఆత్మకూరు, అక్టోబర్5, ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ లోని షేక్ అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇండియన్ లస్సి సెంటర్‌ను ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి లు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నాణ్యమైన ఐటమ్స్‌ను అందించాలని, ధరలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ, వైసిపి నాయకులు డాక్టర్ ఆదిశేషయ్య, అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నాగేశ్వరరావ్, వైస్‌చైర్మెన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, ఇతర కౌన్సిలర్లు, వైసిపి నేతలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పునాదులపై జీవితాలను వెళ్ళదీస్తున్న గిరిజనులు

**నెల్లూరు అక్టోబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలో ఉన్న మైదాన ప్రాంత గిరిజనులు హౌసింగ్‌బోర్డు వారు వేసి వదిలేసిన పునాదులపై గుడిసెలు వేసుకుని జీవితాలను వెళ్ళదీస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోట్లూరి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో మైదాన ప్రాంత గిరిజనులకు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని సీఎంకి లేఖ రాశానన్నారు. 2004 నుండి 2019 వరకు హౌసింగు బోర్డు చేపట్టిన గృహాలకు ఇప్పటి వరకు కూడా కిటికీలు,తలుపుల, పూత పనులు చేయకుండా వదిలేశారన్నారు. మైదాన ప్రాంతాల్లో ఎరుకల, యానాదులు, సుగాలి, నక్కల, లంబాడీ కులాలు నివసిస్తున్నాయని అందులో యానాదులు అట్టడుగుస్థాయిలో ఉన్నారని ఆ లేఖలో పేర్కోవడం జరిగిందన్నారు. యానాదుల్లో చల్లా యానాదులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారన్నారు. కనీసం వీరికి ఇప్పటి వరకు ఆధార్ కార్డులు లేవన్నారు. వారు కళ్యాణ లక్ష్మీ పథకానికి కూడా మీరు పెట్టిన నిబంధనలతో వారికి అది కూడా అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు ప్రభుత్వం ద్వారా ఉచిత కోచింగ్ ఇస్తున్నారు. మైదాన ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకి కూడా ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉద్యోగావకాశాలు కల్పించాలని ఆ లేఖలో కోరడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు చప్పల ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రతి పేద వాడికి వైద్యాన్ని అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష



**కావలి రూరల్, అక్టోబరు 5 ప్రభాతవార్త** పేద ప్రజలందరికి వైద్యాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కావలి ఎయంసి ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్ తెలిపారు. కావలి రూరల్ మండలం అన్నగారిపాళెంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి పాల్గొన్నారు. అన్నగారిపాళెం పంచాయతీ ప్రజల ఆరోగ్య సమస్యలు గురించి ఆరా తీశారు. ఆమె చేతుల మీదుగా బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. అనంతరం పంచాయతీలోని పలు సమస్యలు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎయంసి ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్ మాట్లాడారు. ప్రతి పేద వాడికి కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం సియం జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వాటన్నింటిని సమర్ధవంతంగా కావలి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అంది స్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో సియంగా జగన్మోహన్‌రెడ్డిని, హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, మండల జెసిఎస్ కన్వీనర్ నాగన్నగారి శ్రీనివాసులు, సర్పంచ్ గోళ్ళ సుప్రియ, మండల స్థాయి అధికారులు, వైద్యాధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ క్రీడా పోటీల్లోగీతాంజలి విద్యార్థుల ప్రతిభ



**కోవూరు, అక్టోబర్5 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కేరళలోని తిరువనంతపురంలో జరిగిన సౌత్‌జోన్ పెన్‌కాక్ సీలాట్ క్రీడా పోటీల్లో విజయఢంకా మోగించారు. ఈ మేరకు గురువారం కళాశాలలో జరిగిన అభినందన సభలో కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు క్రీడాపోటీల్లో జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి తమ కళాశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారన్నారు. ఇది తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ నాల్గవ సంవత్సరం బీటెక్ విద్యార్థి కెజ జర్మియా శోభిత్ రెండు బంగారు పతకాలు, మూడవ సంవత్సరం విద్యార్థి ఏవీ సాత్విక్ బ్రాంజ్ మెడల్ సాధించారన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ కేరళలోని తిరువనంతపురంలో అక్టోబర్ 2,3 తేదీల్లో ఈ సౌత్ జోన్ క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, అక్టోబర్5 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు-3 సచివాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ద్వారా బలవర్ధకమైన పౌష్టికాహారంతో ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. దీనిని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్ బాబురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిసేనత ప్రస్తుతం ఐసీడీఎస్‌కు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వినూత్నమైన, బలవర్ధకమైన పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. అదేవిధంగా గర్భవతులకు, బాలింతలకు ఇంటి దగ్గరకే ఈ పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి చిన్నారులకు ఆట, పాటలతో కూడిన విద్యను అందించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు దృష్టి పెట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో చేసిన బలవర్ధకమైన పోషకాహారాలను నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు రుచి చూశారు. రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ కిషోర్‌సింగ్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఉపసర్పంచ్ షేక్ అహ్మద్, జలజీవన్ మిషన్ ఛైర్మన్ భాస్క ర్‌రెడ్డి సీడీపీవో జ్యోతో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, విన్నకోట రాధాకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉన్నారు.

## దామరమడుగు హైస్కూల్‌కి ప్యాన్లు వితరణ



**బుచ్చి అక్టోబర్ 5, ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు హైస్కూల్‌కి ఇంగ్లీషు టీచర్ పిజిడి కృపాల్ పదివేల రూపాయాలు విలువ చేసే ప్యాన్లు బహుకరించారు. తన తల్లి తండ్రుల జయంతిని పురస్కరించుకొని ప్యాన్లు ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రావుకి అందించినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతు ప్రతి ఒక్కరికి జన్మనిచ్చిన తల్లిదండ్రులను జ్ఞాపకం చేసుకోవాలని మనం మనకు చేతనైతే సమాజానికి కొంత సేవచేయాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుడు కృపాల్‌కి ఆయన ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్దార్, నాగజ్యోతి, బాస్కరయ్య, శ్రీనివాసులు, మదన్‌మోహన్, నరసయ్య, సిద్దయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతుల్లో మరింత అవగాహన పెంచాలి



**కోవూరు, అక్టోబర్5 ప్రభాతవార్త** : గ్రామీణ ప్రాంతాల్లో పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచేలా పాడి రైతుల్లో అవగాహన కల్పించాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ముదివర్తి పశు వైద్యశాలలో గురువారం రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రంలో ఉన్న పశు సహాయకులు వారి వారి పరిధిలో రైతులకు ప్రభుత్వం పశు సంవర్ధకశాఖ ద్వారా అందించే పథకాలపై వారిలో అవగాహన పెంచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుత సీజన్‌లో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ప్రభుత్వం పశువులకు సకాలంలో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని కూడా రైతులు సద్వినియోగం చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పశు సహాయకులకు పశు దర్శిని పుస్తకాలను పంపిణీ చేశారు. లైవ్ స్టాక్ అసిస్టెంట్ అమితా షాలిని, పశు సహాయకులు ఉన్నారు.

## పేదల ఆరోగ్యమే జగనన్న సురక్ష ప్రధాన ఉద్ధేశ్యం



**నెల్లూరు అక్టోబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** పేద, మధ్య తరగతి ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జగనన్న ఆరోగ్య సురక్షని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంటు సభ్యుడు ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 34వ డివిజనులోని పొదలకూరు రోడ్డులో ఉన్న పట్టణ ఆరోగ్య ప్రాధమిక కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆదాల, కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలకు విచ్చేసిన ప్రజలకు వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఈ వైద్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయడైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 34వ డివిజను కార్పొరేటర్ షేక్ ఫామీద, షేక్ రియాజ్, గణేష్, కొండలరావు, తాళ్ళూరి అవినాష్, ఒరిస్సా శ్రీనివాసులు, మూలే విజయభాస్కర్‌రెడ్డి, స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, పాసిం శ్రీనివాస్, కేశవరావు, మంగలపూడి శ్రీకాంత్‌రెడ్డి, మల్లు సుధాకర్‌రెడ్డి, యాకసిరి శరత్ చంద్ర, ముడియాల రామిరెడ్డి, టీవీఎస్ కమల్, పవన్‌కుమార్‌రెడ్డి, జీవి ప్రసాద్, కొండేటి నరసింహారావు, ముంగమూరు భార్గవిరెడ్డి, నందూరి హరితరెడ్డి, పద్మజయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను స్మరిస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టాలి




**కావలి రూరల్, అక్టోబరు 5 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు తల్లిదండ్రులను మరువకుండా వారిని స్మరించుకుంటూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, కావలి 19వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ ఏగూరు చంద్రశేఖర్ తెలిపారు. ఏగూరు చంద్రశేఖర్ తల్లి ఏగూరు రమణమ్మ 10వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక రెడ్‌క్రాస్‌లో ఏగూరు యూత్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పలువురు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏగూరు సోదరులు ఏగూరు చంద్రశేఖర్, ఏగూరు జగన్‌లు మాట్లాడారు. తమకు మంచి జీవితాన్ని, సంస్కారాన్ని అందజేసిన తల్లిదండ్రులు జ్ఞాపకార్ధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ తల్లిదండ్రులు ఏగూరు చినమాలకొండయ్య, రమణమ్మల మరణానంతరం వారి కోరిక మేరకు వారి నేత్రాలను దానం చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం వారి స్మరణతో బంధుమిత్రులతో కలిసి రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో కూడా వారి పేరు మీద పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాకారపు రవిప్రకాష్, గంధం ప్రసన్నాంజనేయులు, దామిశెట్టి సుధీర్‌నాయుడు, మణికిరణ్, రక్తదాతలు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుని న్యాయదేవతే కాపాడాలి



**నెల్లూరు అక్టోబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నుండి న్యాయదేవతే కాపాడాలంటూ టీడీపీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు కోరారు. గురువారం నగరంలోని గుప్తాపార్కు సెంటర్లో మహిళకు న్యాయదేవత వేషం వేసి, రోడ్డుపై న్యాయదేవతను ఏర్పాటుచేసి వినూత్నరీతిలో సుబ్బారావు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబుని న్యాయస్థానమే కాపాడుతుందని కోర్టులపై మాకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాతారావు, డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్, సిద్ధకళాచారి, కేసీ భాస్కర్, పవిత్ర, పద్మాబాయి, అద్దంకి చంద్ర, మునిశేఖర్, కోటపాటి రాజ, పూంగవనం శివ, సుధా, వీరమల్లు చంద్ర, వి హరి, డి భాస్కర్, మునికుమార్, పెంచలయ్య, కంచి క్రిష్ణ, సాయిక్రిష్ణ, బల్లోల చంద్ర, పివి రత్నం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పిడతాపోలూరులో జగనన్న ఆరోగ్య సురక్ష



**ముత్తుకూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త** మండలంలోని పిడతాపోలూరు పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పిడతాపోలూరు పంచాయతీలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఉపాధ్యక్షుడు, స్థానిక నాయకుడు పోలిరెడ్డి చిన్నపురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం పేదప్రజలకు ఎంతగానో దోహద పడుతుందని ఆయన తెలిపారు. వాలంటీర్లు ఇంటింటికి తిరిగి వారికి కేటాయించిన సభ్యులకు ఆరోగ్య రిత్యా ఎవైనా సమస్యలు ఉన్నాయా అని సర్వే వారందరిని ఆరోగ్య సురక్ష కేంద్రం దగ్గరకు తీసుకురావడం జరిగింది. వారందరికీ పరీక్షించి దగ్గరుండి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. దగ్గరుండి పర్యవేక్షించిన పంచాయతీ కార్యదర్శి శేషగిరిరావునుఅభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్‌కుమార్, జడ్పిటిసి బందెల వెంకట రమణయ్య, సర్పంచ్ రాజకుమారి, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు, అక్టోబర్5 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. అనంతరం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మధుసూదన్‌రావు-ఆదిలక్ష్మిదంపతులు వ్యవ హరించారు. చుట్టుపక్కల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మందిర వ్యవస్థాపకులు పచ్చిపాల సుజాత, పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

**డాక్యుమెంట్ పోయినది**

SPSR నెల్లూరు జిల్లా, బోగోలు మండలం, బిట్రగుంట గ్రామానికి చెందిన మా తండ్రి షేక్ అబ్దుల్ జబ్బార్ సాహెబ్ (లేట్) S/o కుతుబుద్దీన్ సాహెబ్ (లేట్) కు సంబంధించిన కావలి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నందు రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెం.43/1971, పట్టా నెం.195, సర్వే నెం. 303 ఎ/2 లో 0.04 3/4 ఖాళీ స్థలానికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ కావలి విట్స్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద జెరాక్స్ తీసుకుంటుండగా పోయినది. ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు.
మహ్మద్ అబ్దుల్ సుభాన్ S/o అబ్దుల్ జబ్బార్ సాహెబ్(లేట్)
సెల్ నెంబర్: 8978326347

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష




**పంగిలి(రాపూరు), అక్టోబరు5ప్రభాతవార్త** ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాపూరు మండల వైఎస్ఆర్‌సిపి నాయకుడు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి తెలిపారు. గురువారం రాపూరు మండలంలోని పంగిలి సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కూకాటిలక్ష్మీదేవమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బాగంగా వాలంటీర్లు, వైద్య సిబ్బంది ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు 7 రకాలైన కీలక వైద్య పరిక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. అనారోగ్య సమస్యలు వున్న వారికి వైద్య సహాయానికి సూచనలు ఇస్తున్నట్లు తెలిపారు. సెప్టంబరు 30వ తేదిన ఈ కార్యక్రమం ప్రారంబించినట్లు తెలిపారు. ఇప్పటికే రాపూరు మండలంలోని గోనుపల్లి, రాపూరు బిట్ 2, బిట్ 3 సచివాలయాలలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్యసురక్షలో బాగంగా పంగిలిలో వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు. అనంతరం వైద్య పరిక్షలను నిర్వహించుకున్న వారికి మెడికల్ కిట్లను సర్పంచ్ లక్ష్మీ దేవమ్మతో కలిసి వెంకటరమణా రెడ్డి పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, మందాటి చంద్రమోహన్, కూకాటీ పెంచలయ్య, యంపీడీఓ అప్పాజీ, వేపినాపి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ప్రమీలా రాజకుమారి, డాక్టర్ సూర్యధర్మేంద్ర, డాక్టర్ అంజలీ, ఆర్థోపేడిక్ వైద్యులు డాక్టర్ మధు, కంటి వైద్యురాలు డాక్టర్ నర్మదా దేవి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్‌చందన్ రెడ్డి, పంగిలి సచివాలయం కార్యదర్శి కుమార స్వామి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీ, ఆరోగ్య కార్యకర్తకాంతమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ లింగమూర్తి, సైదాదుపల్లి సచివాలయం కమ్యూనిటి హెల్త్ అఫిసర్ రత్న, పలువరు సిహెచ్‌ఓలు, వేపినాపి పిహెచ్‌సి ఆరోగ్య సిబ్బంది, ఆశాలు ముత్యం మౌనిక, యల్లంపల్లి కోటేశ్వరమ్మ, మండలంలోని అన్ని సచివాలయాల మహిళా పోలీసులు, పలు సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్‌లు, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు వచ్చిన వైద్యులకుగ్రామ సర్పంచ్ కూకాటీ లక్ష్మీదేవమ్మ, కూకాటీ పెంచలయ్యలు గౌరవసూచకంగా వైద్యులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## చిరుధాన్యాలలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు



**రాపూరు, అక్టోబరు5ప్రభాతవార్త** తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు చిరుధాన్యాలలో లబిస్తాయని రాపూరు మండల వైఎస్ఆర్‌సిపి నాయకుడునల్లవడ్ల వెంకటరమణా రెడ్డి తెలిపారు. గురువారం రాపూరు మండలంలోని పంగిలి గ్రామ సచివాలయం వద్ద నిర్వహించినజగనన్న సురక్ష కార్యక్రమంలో ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన ఫోషక విలువలు కలిగిన ఆహార పదార్థల ప్రదర్శనలోఆయన పాల్గొని సర్పంచ్ కూకాటీ లక్ష్మీదేవమ్మతో కలసి చిన్న పిల్లల తల్లులకు అంగన్ వాడీ కేంద్రం వరు ప్రదర్శనగా వుంచిన పోషక విలువలు కలిగిన ఆహారపదార్ధాలను ఆందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భవతులకు, బాలింతలకు, తల్లులకు మంచి పోషక విలువలు కలిగినఆహారాన్ని ఆందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు వారి చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపి మంచి పోషకవిలువలు కలిగిన ఆహారాన్ని ఆందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీ, స్థానికఅంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త, వైసిపి నాయకులు మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, మందాటి చంద్రమోహన్, కూకాటీ పెంచలయ్య తదితరులున్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం




**కావలి అక్టోబర్ 5 ప్రభాతవార్త** దగదర్తి మండలంలోని నారాయణపురం (దక్షణమిట్ట) ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు గ్రామ యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీదరాల చెన్నయ్య మాట్లాడుతు 1966 వ సంవత్సరంలో యునెస్కో ఆమోదించిన స్టెటస్ ఆఫ్‌ది టీచర్ పదాన్ని అనుసరించి 1994 వ సంవత్సరం నుండి ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 5 వతేదిన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుతున్నట్లు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయని తుమ్మల కల్పన మాట్లాడుతు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని అనేక దేశాలు ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం అభినంద నీయమని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చెన్నయ్యను, ఉపాధ్యాయురాలు తుమ్మల కల్పనకు పౌరసన్మానం నిర్వహించారు. గుంజి వెంకటేశ్వర్లు, యువత రామారావు, గోవర్ధన్, బాలమస్తాన్, వేగూరు వెంకయ్య, అంగన్‌వాడీ, పొదుపు మహిళలు, పేరెంట్స్ కమీటి ఛైర్మన్ శ్రీనయ్య పాల్గొన్నారు.

## క్యాన్సర్ నూతన భవన నిర్మాణానికి రూ.2లక్షల విరాళం



**నెల్లూరు అక్టోబర్ 5, ప్రభాతవార్త- వైద్యం** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ పొదలకూరు రోడ్డులో ఉన్న క్యాన్సర్ ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి రెడ్‌క్రా స్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు ఎంవి సుబ్బారెడ్డి వారి తల్లిదండ్రు లు ఎంవి వెంకటరెడ్డి ఆయన సతీ మణి ఎంవి లక్ష్మమ్మ జ్ఞాపకార్ధం రూ.2 లక్షలు విరాళాన్ని ఎమ్మెల్సీ, రెడ్‌క్రాస్ ఛైర్మన్ పర్వతరెడ్డి చంద్రశే ఖర్‌రెడ్డికి గురువారం క్యాన్సర్ ఆసుపత్రిలో అందచేశారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ ఆసుపత్రి కన్వీనర్ ఎండి జుబైర్, రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటి సభ్యుడు వాకాటి విజయ్‌కుమార్‌రెడ్డి, బలరామనాయుడు, ఎం నాగేశ్వరరావు, టి లక్ష్మి, మస్తానయ్యలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి



**బిట్రగుంట, అక్టోబరు 5 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద వాడికి మెరుగైన ఆరోగ్య సేవలందించేందుకు ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి సూచించారు. మండలంలోని అల్లిమడుగు సచివాలయ పరిధిలోని కడనూతల గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రజల్ని ఆమె పలకరించి వారి ఆరోగ్య సమస్యలు గురించి తీరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటి వద్దకే కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి 13 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య నిపుణుల సూచనల మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని ఆమె పరిశీలించి బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. గ్రామంలో పలు సమస్యలపై ప్రజల్ని అడిగి తెలుసుకొని పరిష్కరించేందుకు అధికారుల ద్వారా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్, కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, గ్రామ సర్పంచ్ సునీల్, ఎంపిటిసి మల్లి మోహన్, కావలి రూరల్ జెడ్పీటీసీ జంపాని రాఘవులు,జెసిఎస్ కన్వీనర్ శ్రీను, పార్టీ మండల యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రసాంకేతిక రంగాల్లో భారత్ స్దానం ప్రత్యేకం

### ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి





**సంగం అక్టోబర్ 5 ప్రభాతవార్త** సంగంలోని హైస్కూల్‌లో భారత అంతరిక్ష వారోత్స వాలలో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి వైసిపి నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. మొట్టమొదట మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆధునిక రంగంలో భారత్‌స్దానం ప్రత్యేకమైనదని అన్నారు. అతితక్కువ ఖర్చుతో అంతరిక్షంలోకి రాకెట్లు పంపగల సత్తా మన శాస్త్రవేత్తలకు ఉందని,భవిష్యత్తు కాలంలో ప్రతి దేశం మనదేశం నుండే ఇలాంటి ప్రయోగాలను చేపట్టే విధంగా అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ప్రస్తుతం కంప్యూర్ లేనిదే ఏ పని జరగడం లేదని అన్నారు. 40 సంవత్స రాలలో సాంకేతిక రంగం శరవేగంగా అభివృద్ధి చెందిందని అన్నారు. గ్రామీణ విద్యార్థులను ప్రోత్స హించే విధంగా ఇస్రో శాస్త్రవేత్తలు ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు తన పూర్తి సహాయసహాకారాలు అందిస్తామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అదికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగంలో పూర్తి స్దాయిలో మా ర్పులు వచ్చాయని అన్నారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు కంఠాబత్తినరఘునాదరెడ్డి,జడ్పిటిసి రావుల లక్ష్మి, తహసిల్దారు నాగరాజు,ఎంపిడిఒ గోపి, కర్నాటి రవీంద్రరెడ్డి,సిద్దీపురం పెంచలరెడ్డి, ఎంఇఒలు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని కలిసిన విద్యుత్ శాఖ జిల్లా ఎస్ఇ



**కావలి, అక్టోబరు 5 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయన్ గురువారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేని ఎస్ఇ దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేశారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గంలోని విద్యుత్ శాఖకు సంబంధించిన పలు సమస్యల్ని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎస్ఇ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇతో పాటు నెల్లూరు జిల్లా విద్యుత్ శాఖ కన్‌స్ట్రక్షన్స్ ఈఈ పి.శ్రీధర్‌రెడ్డి, కావలి టౌన్ ఎఇ వసంతరావు తదితరులు వున్నారు.

## కోవూరు సబ్ ట్రెజరీలో ట్రైనీ కలెక్టర్



**కోవూరు,అక్టోబర్5 ప్రభాతవార్త :** జిల్లాకు శిక్షణ నిమిత్తం వచ్చిన ట్రైనీ కలెక్టర్ వి. సంజనా సింహ గురువారం కోవూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో పలు విషయాలపై అవగాహన చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్టీవో కిరణ్‌కుమార్ ద్వారా పలు విషయాలను ప్రశ్నించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటీవో లోకేష్‌బాబు ఉన్నారు.

## పేదల పక్షపాతి ముఖ్యమంత్రి



**కోవూరు,అక్టోబర్5 ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తూ పేదల ముంగిటికే వైద్యసేవలు అందించేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు 3వ సచివాయం ప్రాంతంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందించాలనే ప్రధాన ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా ఇటువంటి వైద్యసేవలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాలంటే వేలాది రూపాయలు వ్యయం చేయాల్సిన పరిస్థితి. అటువంటి పరిస్థితి పేద ప్రజలకు రానివ్వకుండా ముఖ్యమంత్రి ఇటువంటి మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆయన ఎటువంటి పథకం ప్రవేశపెట్టినా అది ఒక చరిత్రే అని, ప్రజల గుండెల్లో ఆ పథకాలు చిరస్థాయిలో నిలిచిపోవడమే కాకుండా మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డినే ఎన్నుకునేందుకు ప్రజలు ఇపనపటికే తీర్మానించారన్నారు. ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని సంపూర్ణ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గతంలో దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఒక చరిత్ర సృష్టించారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఉపసర్పంచ్ షేక్ అహ్మద్, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డిలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కంటి వెలుగు కింద కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, విన్నకోట రాధాకృష్ణ, వైద్యులు డాక్టర్ రవిబాబు, డాక్టర్ అనూష, ఆప్తమాలజిస్ట్ అన్నపూర్ణ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు , మహిళా పోలీసులు ఉన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే



**కోవూరు,అక్టోబర్5 ప్రభాతవార్త :** కోవూరు మసీదు వీధి ప్రాంతానికి చెందిన షేక్ ఫక్రుద్దీన్ కుమార్తె వివాహానికి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు జుబేర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు దౌలత్, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, గయాజ్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రఫీ, తదితరులు ఉన్నారు.

## నారికేళ్లపల్లిలో మాతమ్మ అమ్మవారి శిలప్రతిష్ట



**ముత్తుకూరు,అక్టోబర్10,ప్రభాతవార్త** మండలంలోని నారి కేళ్లపల్లి పంచాయతీలోని అరుంధతివాడ కొత్తగా ఏర్పాటు చేసిన మాతమ్మ అమ్మవారి శిలప్రతిష్ట ఈ నెల 13నుండి 16వ తేదీ వరకు అత్యంత వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక వైసీపీ నాయకుడు కాటంరెట్టి వసంతకుమార్‌రెడ్డి శ్రీమతి వకులారాణి సంయుక్తంగా గు రువారం విలేక˘ర్లకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఈ కార్యక్రమానికి వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డితోపాటు ఇతర ప్రాంత గ్రామస్తులు కూడా పాల్గొంటారని ఆయన అన్నారు.13వ తేదీన విఘ్నేశ్వరుని పూజా,పు ణ్యాహం,అలంకం ˘ణ,హో మం,ప్రసాదయువతరణ,14వ తేదీన వాస్తు పూజా,వాస్తుహోమం,అగ్ని ప్రతిష్టాపన ,నాభి శిలకు,అమ్మవారికి పం చాంగ వ్యాది వాసం,ఆదివాసహోసం,కుంభార్జన హారతి,జరుగుతుం దన్నారు.15వ తేదీన చతుర్వేద హో మం,హారతి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.16వ తేదీన రత్నన్యాసం ,యంత్ర స్థాపన,నాభి శిలస్థాప˘న,మాతమ్మబింబ ప్రతిష్ట,పూర్ణ హారతి,కుంబాబి షేకం,గౌరదర్శనం ,అర్చ న,హాం ˘తి,ఆశీర్వాదం,మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. అరుంధతివాడ గ్రామ స్తులసహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.

## ఆర్టీఓ కార్యాలయాన్ని సందర్శించిన స్టేట్‌మెంబరు



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 5, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని స్థానిక బీవీనగర్‌లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆర్టీఓ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ట్రాన్స్‌ఫోర్ట్ అధారిటి మెంబరు ఎం.సునీల్‌చక్రవర్తి గురువారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## నడిమూరులో డిష్యుం.. డిష్యుం...



**వింజమూరు,అక్టోబర్5,ప్రభాతవార్త:** వింజమూరులో గురువారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నిర్వహిస్తున్న సమయంలో ఆ ప్రాంతానికి చెందిన కొందరు గ్రామకంఠస్థల ఆక్రమణ అంటూ అర్జీలు ఇచ్చారు. ఈ విషయాన్ని గమనించిన అక్కడే ఉన్న ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి కలుగచేసుకొని ఎన్నో ఏళ్ళుగా తమ ఆధీనంలో ఉన్న భూమిపై ప్రస్తుతం ప్రస్తావించడం ఏమిటంటూ నిలదీశారు. అక్కడ మాటామాటా పెరిగి తోపులాట జరిగింది. అనంతరం ఘర్షణకు దిగారు. దాంతో రాజగోపాల్‌రెడ్డి ఇరువర్గాలను శాంతింపచేస్తున్నప్పటికీ ససేమిరా అనడంతో పోలీసులు జోక్యం చేసుకొని సర్దుబాటు చేశారు.

## పిడిఎస్‌యూ మహాసభల లోగో ఆవిష్కరణ




**నెల్లూరు,అక్టోబరు 5 ప్రభాతవార్త-విద్య** పిడిఎస్‌యూ రాష్ట్ర మహాసభల లోగోను గురువారం నగరంలోని స్దానిక విఆర్ కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ ఆహ్వానసంఘం అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతు నగరంలో తమ సంఘ మహా సభలను మూడురోజులపాటూ నిర్వహిం చనున్నామన్నారు. దేశంతోపాటూ రాష్ట్రంలో విదా ్యరంగ సమస్యల సాధనకై తమ సంఘం అనేక పోరాటాలు చేసిందని గుర్తుచేశారు. పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సునీల్ మాటా ్లడుతు కేంద్రంలో మెదీ ప్రభుత్వం అది ్కారంలోకి వచ్చిన తరువాత విద్య మెత్తం నాశనం అయిపోయిందన్నారు. విద్య,వైద్యం అంగడిలో సరుకు లాగా మారిపోయిందని ఆవేదన వ్యక్తంచేవారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ కార్పొరేట్ శక్తుల చేతుల్లో చిక్కుకు పోయిందని, విద్యారంగ సమస్యల సాధనకు తమ సంఘం ఎంతటి పోరాటాలు సాగించేందుకైనా సిద్దంగా ఉందని తెలిపారు. రాష్ట్ర మహాసభలను అందరూ పాల్గొని విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయులు ఎస్కే సారు ఆశ్రుర్,వసీం చరణ్, వినయ్‌విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న దాసరి శీనయ్యకు పింఛను అందజేసిన వాలంటీర్



**బిట్రగుంట, అక్టోబరు 5 ప్రభాతవార్త** బోగోలు మండలం ఎబికండ్రిక పంచాయతీ సాధనాల వారి పాళెం గ్రామానికి చెందిన దాసరి శీనయ్య గత పది రోజులుగా నె ల్లూరులోని మెడికవర్ ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ వాలంటీర్ సాధనా ల హరిత, గ్రామ సర్పంచ్ బత్తల శ్రీనివాసులు నెల్లూరులోని వైద్యశాలకు వెళ్లి వైఎస్ఆర్ పింఛను నగదు అందజేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. తన పరిస్థితిని తెలుసుకుని ఆసుపత్రికి వచ్చి పింఛను అందించడంపై లబ్ధిదారుడు శీనయ్య వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## లారీని ఢీకొట్టి మోటార్ సైకిలిస్ట్ మృతి



**కావలి రూరల్, అక్టోబరు 5 ప్రభాతవార్త** లారీని ఢీకొట్టి మోటా ర్‌సైకి లిస్ట్ మృతి చెందిన సంఘటన కావలి రూరల్ మండలం చెన్నాయపాళెం వద్ద గురువారం చోటుచేసుకుంది. కావలి రూరల్ ఎస్ఐ సుమన్ కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. దుత్తలూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన దేవేండ్ల సురేంద్ర(38) మోటార్‌సైకిల్‌పై ఒంగోలు నుండి కావలికి రాంగ్ రూట్లో వస్తున్నాడు. కావలి మండలం చెన్నాయ పాళెం క్రాస్‌రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమా దంలో దేవేండ్ల సురేంద్రకు బలమైన రక్తగా యాలై అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుమన్ తెలిపారు.

# విషజ్వరాలతో విలవిల

## డెంగ్యూ, మలేరియా జబ్బులతో ఆసుపత్రులు కిటకిట

### దీనికితోడు విజృంభిస్తున్న డయేరియా

నెల్లూరు అక్టోబర్ 5, ప్రభాతవార్త-వైద్యం నగరంలోని విజయమహల్ గేటు సమపంలో ఉన్న ఒక ప్రజా వైద్యశాలలో ప్రతిరోజు డెంగ్యూ కేసులు20 వరకు నమోదు అవుతున్నాయి. మలేరియా కేసులు 4 నుండి 5కేసులు నమోదు అవుతున్నాయి. మరో ఇద్దరు ముగ్గురు వాంతులు, విరేచనాలు (డయేరి యా) తో అడ్మిట్ అవుతున్నారు. వారు వైద్యం కోసం వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇది కేవలం ఒక ఆసుపత్రిలోని పరిస్థితి మాత్రమే, ఇదే పరిస్థితి నగరంతోపాటు జిల్లా మొత్తం ఉంది. జిల్లాలో విషజ్వరాలు విజృంభిస్తు న్నా యి.దీనికితోడు డయేరియా కేసులు పెరుగుతున్నాయి. వైరల్ ఫీవర్ విషజ్వరాలతో రోగులకు రక్తకణాలు పడిపోతు న్నాయి. ఫలితంగా జ్వర పీడితులకు రక్తకణాలు 5నుంచి 7 యూనిట్లు ఎక్కిస్తున్నారు. దీంతో ఒక రోగి కోలుకోవాలంటేనే 30 నుండి 40వేల వరకు ఖర్చు అవుతోంది. ప్రైవేటు ఆసుపత్రిలో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులతో కిటకిటలాడుతున్నాయి. ఇదే అదనుగా భావించిన ప్రైవేటు ఆసుపత్రుల యాజ మాన్యలు అవరసరం ఉన్నా లేకున్నా రక్తపరీక్షలు, ఎక్స్‌రే, స్కానింగు లాంటి పరీక్షలు చేయిస్తూ రోగుల వద్ద నుండి అందిన వరకు దోచుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా జ్వరాలను నియంత్రించాల్సిన వైద్యశాఖ తనకు పట్టనట్లు చోద్యం చూస్తోంది. ఫలితంగా రోగుల జేబులను ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు ఖాళీ చేస్తున్నాయి.

**జిల్లాలో ఇది పరిస్థితి** జిల్లాలో 52 ప్రాథమిక కేంద్రాలు, 20 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, కావలి, కందుకూరి ఏరియా ఆసుపత్రులు, ఆత్మకూరు జిల్లా ఆసుపత్రితోపాటు నెల్లూరు నెల్లూరు నగరంలో ప్రభుత్వ సర్వజన పెద్దాసుపత్రి (జీజీహెచ్) ఉన్నాయి.

వీటి పరిధిలో రోజుకు దాదాపు 15వేల మంది రోగులు వైద్యం కోసం వస్తూంటారు. రిజిస్ట్రేషన్ పొందిన ప్రైవేటు ఆసుపత్రుల్లో, కార్పొరేట్ ఆసుపత్రుల్లో 50వేల మందికి వరకు రోగులు జ్వరాలతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. జిల్లాలో ప్రతిరోజు డెంగ్యూ, మలేరియా లాంటి కేసులు ప్రైవేటు ఆసుపత్రుల్లో నమోదు అవుతున్నాయి. అయినప్పటికీ వైద్యశాఖ కేసులే లేనట్లు కాకి లెక్కలు చెపుతోంది. జనవరి నుండి ఈ నెలాఖరు వరకు 96 డెంగీ కేసులు, 15 మలేరియా కేసులు నమోదు అయినట్లు చూపడం ఆశ్చర్యకరం. డెంగ్యూ, మలేరియా వైరల్ జ్వరాలు ప్రాణాంత˘కంగా మారుతున్నాయి.

ఒక వ్యక్తికి రెండో దఫా డెంగ్యూ సోకినా ప్రాణాలు పోతాయి. ఇలాంటి కేసులు జిల్లాలో వెలుగు చూస్తున్నాయి. ప్లేట్‌లెట్స్ ఎక్కువగా పడిపోవడం, తగ్గిపోవడం, రోగి తీవ్ర అస్వస్థతకు గురై విషమ పరిస్థితికి గురై పోతున్నారు. ఇలాంటి అత్యవసర సందర్భాల్లో జిల్లా వాసులు చెన్నై ఆసుపత్రులకి రోగులను తీసుకువెళ్లి లక్షలాది రూపాయలు వైద్యం కోసం ఖర్చు చేసు కొంటూ అప్పులపాలు అవుతున్నారు. ఇప్పటికైనా ప్రజారోగ్యం దృష్ట్యా జిల్లా వైద్యశాఖ తక్షణ చర్యలు చేపట్టాలని, వ్యాధుల సోకకుండా కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ఎప్పటికప్పుడు దోమల నివారణ చర్యలు చేపడుతున్నాం:** డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం పెం చలయ్య జిల్లాలో డెంగ్యూ, మలేరియాలతో ఎక్క డా ఒక్క మరణం కూడా ఇప్పటి వరకు సంభవించలేదు, ఎప్పటికప్పుడు దోమల నివారణ చర్యలు చేపడుతున్నాం. నిరంతరం వైద్య సిబ్బంది, నర్సింగు సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఆయా కుటుంబాలలోనివారి ఆరోగ్య పరిస్థితిని మానిటరింగ్ చేస్తున్నాం.మరణాలు సంభవించాయనిఅంటున్న మాటల్లో వాస్తవాలులేవు. అవి అపోహలు మాత్రమే.